BREAKING EDITION
బ్రేకింగ్ ఎడిషన్

Follow: @ANNTELUGU

# మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ 06 -02-2025

WWW.EPAPER.MAHAADAILY.COM

ANN తెలుగు




## కేంద్రమంత్రులతో కేటీఆర్ భేటీ

**మహా:** యూజీసీ నిబంధనల మార్పు గురించి తమకు అభ్యంతరాలు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు . ఇందులో భాగంగానే తాము కేసీఆర్ సూచన మేరకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్టు కేటీఆర్ తెలిపారు. ఇదే సమయంలో వీసీలుగా నిష్ణాతులు ఉండాలని సూచించినట్టు వెల్లడించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఈరోజు కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు కలిశారు. భేటీ అనంతరం ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..'కేసీఆర్ సూచన మేరకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశాం. యూజీసీ నిబంధనల మార్పు గురించి మా పార్టీ అభిప్రాయాన్ని కేంద్రానికి తెలిపాము. యూజీసీ నిబంధనల మార్పు గురించి మాకు అభ్యంతరాలు ఉన్నాయి. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా సెర్చ్ కమిటీలను రాష్ట్ర గవర్నర్‌కి బాధ్యతలు ఇవ్వడం సరికాదని చెప్పాము. వీసీలుగా నిష్ణాతులు ఉండాలని సూచించినట్టు తెలిపారు.



# కులగణన, వర్గీకరణ ప్రజల్లోకి తీసుకెళ్లండి

- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్

- ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం
- త్వరలో రెండు భారీ సభల ఏర్పాటుకు నిర్ణయం
- సూర్యాపేట, ఉత్తర తెలంగాణలో రెండు సభలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యాచరణపైనా చర్చ

**మహా, హైదరాబాద్:** బీసీ కులగణన, ఎస్సీవర్గీకరణ పై తీసుకున్న నిర్ణయాలు చరిత్రాత్మకమని, ఈ రెండింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యచరణపై పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై కీలకంగా చర్చించారు. ఈ రెండు చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. అంతేకాదు.. రెండు భారీ బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించారు. ఈ సభలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల గైర్హాజరు ఇదిలా ఉండగా.. ఈ సీఎల్పీ సమావేశానికి రావాలని పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలకు కూడా ఆహ్వానం వెళ్లింది. అయితే.. అనూహ్యంగా వారు చివరి నిమిషంలో గైర్హాజరు అయ్యారు. ఫిరాయింపు కేసు అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉండటంతో హాజరు కావొద్దని నిర్ణయించుకున్నారు. అంతకుముందు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.. ఇది అత్యంత కీలకమైన శాసనసభ పక్ష సమావేశమని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై కీలక సూచనలు సీఎం చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నిక విషయంలో ఎమ్మెల్యేలకే బాధ్యతలు ఇచ్చారని తెలిపారు. సమస్యలు, ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఈ సమావేశంలో ఆవేదన చెప్పుకున్నారని అన్నారు. సాయంత్రం ఏఐసీసీ అధ్యక్షుడితో రాష్ట్ర పార్టీ ముఖ్యనేతల సమావేశం ఉండడంతో సాయంత్రం జరగాల్సిన సీఎల్పీ మీటింగ్ను ఉదయానికి మార్చినట్లు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సీఎల్పీ అనంతరం ఢిల్లీకి వెళ్లనున్నారు.

## కుల గణన లెక్కలపై చర్చకు సిద్ధం

### మంత్రి పొన్నం సవాల్

ప్రతిపక్షాలు గుడ్డు మీద వెంట్రుకలు పీకుతున్నట్లు మాట్లాడుతుండ్రు

బలహీనవర్గాల సంక్షేమానికి రోడ్‌మ్యాప్



**మహా, హైదరాబాద్ :** బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతోనే తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొన్నం వెల్లడించారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న ఐఏఎస్ ఆధ్వర్యంలో దాదాపు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులను గ్రామాల్లో ఇంటి ఇంటికి పంపి సమాచారం సేకరించారని తెలిపారు. కొంత మంది బలహీన వర్గాల మేదావులు, సంఘాల వారు ఏదో తప్పు జరిగినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుల గణన లెక్కల విషయంలో మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి సిద్ధం.. అని సవాల్ చేశారు. బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ఒక రోడ్ మ్యాప్ ఇవ్వాలని డిమాండ్ చేద్దాం.. నివేదిక అమలు జరిగేందుకు అందరం కలిసి ముందుకు పోదామని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేయడానికి మీ దగ్గరకు రావడానికి సిద్ధంగా ఉన్నాం.. అని వెల్లడించారు. ప్రెస్ మీట్లు పెట్టి దయచేసి ప్రజలను కన్ఫ్యూజ్ చేయవద్దని, గుడ్డు మీద వెంట్రుకలు లెక్కపెట్టినట్లు కాకుండా.. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే ప్రభుత్వానికి నిర్ణయాలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ఆర్.కృష్ణయ్య, మాజీ హైకోర్టు అధికారి పూర్ణ చందర్, జాజుల శ్రీనివాస్ లాంటి వారిని అందరినీ కోరుతున్నా.. సీఎల్పీ సమావేశం జరిగిన తర్వాత మీ దగ్గరికి వస్తాము.. పూర్తి వివరణ ఇస్తామని హామీ ఇచ్చారు.

## పీసీసీ చీఫ్ తో అల్లు అర్జున్ మామ భేటీ



**మహా, హైదరాబాద్:** టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్‌తో కాంగ్రెస్ నేత, అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి గురువారం భేటీ అయ్యారు. వారిద్దరూ ఏ అంశాలపై చర్చించారన్న దానిపై వివరాలు వెల్లడి కాలేదు. అల్లు అర్జున్ అరెస్టు ఎపిసోడ్ తర్వాతా చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్ కు రెండోసారి వెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇదిలా ఉంటే.. కాగా 'పుష్ప 2' సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ లో జరిగిన ఘటన లో రేవతి అనే మహిళ మృచెందడం..ఆమె కుమారుడు శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడటం.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై సీరియస్ స్పందించడం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో డిసెంబర్ 24న అల్లు అర్జున్ మామ, కాంగ్రె పార్టీ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్ కు వెళ్లారు. ఈ సమయంలో ఆయన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిసేందుకు ప్రయత్నించారు. అయితే ఆమె చంద్రశేఖర్ రెడ్డి ఆమెతో మాట్లాడకుండానే వెనుతిరిగారు. మళ్లీ ఇన్ని రోజులకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్‌కు వచ్చి మహేష్ కుమార్ గౌడ్‌ను కలవడం చర్చనీయాంశంగా మారింది.

## కాసేపట్లో ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి



- రెండు రోజులు మకాం అక్కడే..
- కేబినెట్ విస్తరణ కోసమేనా?

**మహా, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సాయంత్రం ఢిల్లీ వెళ్తున్నారు. రెండు రోజుల పాటు హస్తినలో ఉండనున్నారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్, మరి కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఢిల్లీకి వెళ్తున్నారు. ఈసారి కచ్చితంగా కేబినెట్ విస్తరణ ఖాయమనే ప్రచారం జరుగుతోంది. శుక్ర, శనివారాల్లో అక్కడే ఉండనున్నారు. గురువారం రాత్రికి పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ పాల్గొంటారు. అసెంబ్లీ తీర్మానం చేసిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై పార్టీ పెద్దలతో కలిసి చర్చించనున్నారు. అలాగే త్వరలో జరిగే రెండు భారీ సభలపై చర్చించి తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది. అలాగే పార్టీ కమిటీలు కూడా కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రేపు రాహుల్, సోనియాగాంధీతోనూ భేటీ శుక్రవారం ఉదయం అగ్రనేత రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలతో సమావేశం కానున్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి అధిష్టానానికి వివరించనున్నారు. వారిచ్చిన సలహాలు, సూచనల మేరకు తదుపరి అడుగులు వేయనున్నారు. అదే సమయంలో పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ, పార్టీ పదవులపై చర్చించే అవకాశమున్నట్లు గాంధీభవన్ వర్గాల సమాచారం.



## పంచాయతీలు ఏకగ్రీవం చేయండి

- ఆ బాధ్యత ఎమ్మెల్యేలదే..స్థానిక ఎన్నికల్లో సత్తాచాటుదాం

సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**మహా, హైదరాబాద్ :** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నకల్లో సర్పంచ్‌ల ఎన్నికలను ఏకగ్రీవం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో చేపట్టే కార్యచరణపై పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. పంచాయతీలను ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా ప్రజాప్రతినిధు కృషి చేయాలన్నారు. సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల విషయమై నిధుల మంజూరుకు మంత్రులను కలవాలని సీఎం సూచించారు. అలాగే బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. 90శాతానికి పైగా స్థానిక స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## మహేశ్ గౌడ్ పెద్ద మనసు

### వ్యక్తి గత సిబ్బందికి పీసీసీ చీఫ్ సన్మానం



**మహా,హైదరాబాద్ :** తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తన వ్యక్తిగత సిబ్బంది (పీఎస్ఓ)ని సన్మానించారు. శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్బంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ విధులు అంకిత భావంతో నిర్వహిస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. ఇదిలా ఉంటే గాంధీభవన్ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణుల నుంచి 8 సెల్ ఫోన్స్ కొట్టేసిన దొంగను ఫొటో గ్రాఫర్ హరీశ్ సలహాతో చాకచక్యంగా పట్టుకున్నగన్‌మెన్ దేవరాజ్‌ను సైతం పీసీసీ చీఫ్ సన్మానించి అభినందించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి డబ్ల్యూఈఎఫ్ ప్రశంసలు

- అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు భేష్



**మహా, హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రత్యేకంగా అభినందించింది. రాష్ట్ర అభివృద్ధి దిశగా సమర్థమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించింది. నగర రవాణా సౌకర్యాలు, న్యాయపూర్వక ఆర్థిక వృద్ధి వంటి అత్యవసరమైన గ్లోబల్ అంశాలపై ఆయన చూపిన దృష్టి, లోతైన అవగాహన, విశ్వవ్యాప్త లక్ష్యాలపై స్పష్టమైన ఆలోచనలతో ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని డబ్ల్యూఈఎఫ్ తన అధికారిక లేఖ పత్రంలో ప్రశంసించింది. రేవంత్ రెడ్డి సుదూరదృష్టిని, సమర్థమైన ఆలోచన విధానాన్ని, సమాజ హితం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడింది. పెట్టుబడులకు ప్రోత్సాహం ముఖ్యంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు, నగర రవాణా వ్యవస్థను సులభతరం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే ప్రణాళికలు బాగున్నాయని పేర్కొంది. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించి, వృద్ధిని న్యాయబద్ధంగా ప్రజలందరికీ చేరువ చేయడం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధిపై ఆయన అవలంబిస్తున్న స్పష్టమైన విధానాలను డబ్ల్యూఈఎఫ్ తన లేఖలో ప్రస్తావిస్తూ ప్రశంసించింది. రాబోయే పదేళ్లలో తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకనామిగా మారుతుందన్న రేవంత్ మాటలు రాష్ట్రంలో పెట్టుబడుదారులకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొంది.